జాతీయవాద ఉద్యమాలు

ఒక మార్కు ప్రశ్నలు

1. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అంటే ఏమిటి?

జ।। 1813వ సంవత్సరంలో నెపొలియన్‌కు మిత్రరాజ్యాలకు లిప్‌జిగ్‌లో జరిగిన భయంకరమైన యుద్ధమే బ్యాటిల్ ఆఫ్ నేషన్స్.

2. బిస్మార్క్ విధానం ఏది?

జ।। బిస్మార్ విధానం బల ప్రయోగం (రక్తపాతం Blood and iron policy)

3. కార్బొనరీ అనగానేమి?

జ।। ఇటలీలోని నేపుల్స్‌లో ప్రారంభమైన రహస్య విప్లవ సంఘం.

4. ఇటలీ ఏకీకరణకు దోహదం చేసిన ముగ్గురు ముఖ్య వ్యక్తులు ఎవరు?

జ।। జొసెఫ్‌మాజిని, కౌంట్ కవూర్, గారీబాల్డీ

5. 'రెడ్‌షర్ట్స్' అంటే ఏమిటి?

జ।। ఇటలీ ఏకీకరణ సమయంలో గారీబాల్డీ ఏర్పరిచిన సైనిక దళం. ఎర్రచొక్కా దళం (Red Shirts)

6. సామ్యవాద భావాలు పెంపొందించడంలో చురుకైన పాత్ర నిర్వహించిన మేధావులు ఎవరు?

జ।। సామ్యవాద భావాలు పెంపొందించడంలో చురుకైన పాత్ర నిర్వహించిన మేధావులు రాబర్ట్ ఓవెన్, సెయింట్ సైమన్, లూయిబ్లాంక్, కార్ల్‌మార్క్స్ ముఖ్యులు.

7. కార్ల్‌మార్క్స్ రచనలు ఏవి?

జ।। దాస్ కాపిటల్, కమ్యూనిస్ట్ మేనిఫెస్టో

8. ఆధునిక కమ్యూనిజానికి ప్రాతిపదిక ఏది?

జ।। ఆధునిక కమ్యూనిజానికి ప్రాతిపదిక 'కార్ల్‌మార్క్స్' రచించిన దాస్‌కాపిటల్, 'కమ్యూనిస్ట్ మేనిపెస్టో'

9. పనిహక్కు సూత్రాన్ని ప్రతిపాదించింది ఎవరు?

జ।। ఫ్రాన్స్ దేశస్థుడైన 'లూయి బ్లాంక్ పనిహక్కు' సూత్రాన్ని ప్రతిపాదించాడు.

10. రిసార్జిమెంటు అంటే ఏమిటి?

జ।। ఇటలీ ఏకీకరణ కోసం కౌంట్ కవూర్ నిర్వహించిన వార్తా పత్రిక

11. వియన్నా సమావేశానికి ఉన్న మార్గదర్శక సూత్రాలు ఏవి?

జ।। 1. పునరుద్ధరణ శాసన పద్ధతి

2. అధికార సమతౌల్యం

3. నష్ట పరిహారం, బహుమానాలు,శిక్షలు.

2 మార్కుల ప్రశ్నలు

1. ఎమ్స్ టెలిగ్రామ్ గురించి రాయండి?

జ।। ప్రాన్సుతో యుద్ధాన్ని కొరుకున్న బిస్మార్క్‌కు స్పెయిన్ రాజ్య వారసత్వ తగాదా రూపంలో అనుకూలత ఏర్పడింది. స్పెయిన్ ప్రజలు ఇస్‌బెల్లాను తొలగించి ప్రష్యారాజుకు సమీప బంధువైన లియోపాల్డ్‌ను స్పెయిన్ సింహసనాన్ని అధిష్టించవలసిందిగా ఆహ్వానించారు.

- నెపొలియన్- 3 తీవ్ర అభ్యంతరాల వల్ల లియోపాల్డ్ స్పెయిన్ సింహాసనాన్ని తిరస్కరించాడు. అంతేగాక స్పెయిన్ వారసత్వ విషయంలో జోక్యం చేసుకోనని ప్రష్యారాజు వాగ్దానం చేయాలని నెపొలియన్- 3ని కోరాడు.
- నెపొలియన్-3 కోరికను ప్రష్యారాజు తిరస్కరించి, మొత్తం సందేశాన్ని బెర్లిన్‌లో ఉన్న బిస్మార్క్‌కు ఎమ్స్ నగరం నుంచి టెలిగ్రామ్ రూపంలో పంపాడు. దీన్నే ఎమ్స్ టెలిగ్రామ్ అంటారు.

2. వియన్నా సమావేశ మార్గదర్శక సూత్రాలు ఏవి?

జ।। 1815లో వాటార్లు యుద్ధం జరిగిన తర్వాత విజయం సాధించిన మిత్రరాజ్యాలు వియన్నాలో సమావేశం నిర్వహించాయి. ఆ సమావేశంలోని ముఖ్య సూత్రాలు.

1. పునరుద్ధరణ – శాసన బద్ధత
2. అధికార సమతౌల్యం
3. నష్ట పరిహారం
4. బహుమానాలు – శిక్షలు

3. యంగ్ ఇటలీ గురించి రాయండి?

జ।। - ఇటలీలో మాజినీ స్థాపించిన రహస్య విప్లవ సంఘం 'యంగ్ ఇటలీ'
- జాతీయవాదం, విప్లవధోరణి అతనిలో కన్పిస్తాయి. ఇటలీని ఏకం చేసి స్వతంత్ర ప్రజాస్వామిక దేశంగా రూపొందించడమే మాజినీ లక్ష్యం.
- ఈ ఆశయ సాధన కోసం 40 సం।।లోపు వయసున్న యువకులకు మాత్రమే ఈ సంఘంలో సభ్యత్వం కల్పించారు.
- ఇటాలియన్ జాతీయత వ్యాప్తి ఈ సంఘం ముఖ్య ఉద్దేశ్యంగా ఉండేది.
- ఈ సంఘం సభ్యులు సమాజంలోని వ్యక్తులతో కలిసిపోయి వారిలో జాతీయ భావాలు వ్యాప్తి చేసే వారు.
- ఇటలీలో విప్లవాలు తీసుకురావడానికి యంగ్ ఇటలీ అనేక ప్రయత్నాలు చేసింది.

4. మార్కుల ప్రశ్నలు

1. 1848 తిరుగుబాటు చెలరేగడానికి కారణాలేవి?

జ।। – లూయి ఫిలిప్ ఫ్రాన్స్ రాజుగా ఈ విప్లవ కాలం ముందు ఉండేవాడు. అతడు రాజరిక వాదులకు లొంగి పోయాడు.

– ఫ్రాన్సులో పరిశ్రమల్ని అభివృద్ధి పరచాలని ఉన్నతవర్గం వారిని, ధనికులని ప్రోత్సహించాడు. అందువల్ల అన్ని వర్గాల వారికీ విరోధి అయ్యాడు.

– రిపబ్లికన్లు రిపబ్లిక్ కావాలని కోరుకున్నారు. దానికి లూయిఫిలిప్ అంగీకరించలేదు.

– రిపబ్లికన్లు నిరంతరం రాచరికాన్ని తొలగించే ఉద్యమాలు చేపట్టారు.

– లూయిఫిలిప్ మంత్రి అయిన గుయిజొట్ సంస్కరణ పార్టీ డిమాండ్లను తిరస్కరించాడు. అవినీతి మార్గాల ద్వారా ప్రభుత్వాన్ని నడిపాడు.

– శ్రామిక సంక్షేమ కార్య కాలాపాలను అమలు పరచడంలో లూయిఫిలిప్ విఫలమయ్యాడు.

– ఫ్రాన్స్ విదేశీ రాజనీతి ఆదేశ ప్రతిష్టను దిగజార్చింది.

– విప్లవకారుల బహిరంగ విందులను లూయి ఫిలిప్ నిషేధించాడు.

– హెచ్చరిక కాదని విందుకు వచ్చిన వారిపై సైన్యం కాల్పులు జరిపింది. దానితో 1848 తిరుగుబాటు ప్రారంభమైంది.

2. ఫ్రాన్సులో 1830 తిరుగుబాటు చెలరేగడానికి '10వ చార్లెస్' ఎంతవరకు భాద్యుడు?

జ।। 18వలూయి తర్వాత 10వ చార్లెస్ సింహాసనాన్ని అధిష్టించాడు. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి.

– ఇతడు ప్రతీకార స్వభావం కలవాడు. పాత వ్యవస్థను గట్టిగా సమర్థించేవాడు.

– పత్రికా స్వాతంత్ర్యం మీద ఆంక్షలు విధించాడు.

– గతంలో ఫ్రాన్సు నుంచి పారిపోయి తిరిగివచ్చిన ప్రభువులకు, కులీనులకు వారి, వారి ఆస్తులను తిరిగి ఇచ్చి వారి అధికారాలని పునరుద్ధరించాడు.

– ప్రజలకు రక్షణ కల్పించే నేషనల్ గార్డు దళాన్ని రద్దుపరచాడు.

– ప్రజల్లోని తిరుగుబాటు దారులను అణచివేయడానికి తీవ్ర రాజరిక భావాలు గల పోలిగ్రీస్‌ను తన ప్రధాన మంత్రిగా నియమించుకొన్నాడు. ఈ నియామకంలో అతడు పార్లమెంట్ అనుమతి పొందలేదు.

– ఎన్నికైన శాసన వ్యవస్థ కాలపరిమితిని తగ్గించాడు.

పై చర్యల వల్ల 1830లో ఫ్రాన్సులో తిరుగుబాటు జరిగింది. దీని ఫలితంగా 10వ చార్లెస్ సింహాసనాన్ని వదిలిపెట్టి ఇంగ్లాండుకు పారిపోయాడు.

3. సార్డీనియా నాయకత్వం కింద ఇటలీ ఏ విధంగా ఏకీకరణ సాధించిందో వివరించండి?

జ।। ఇటలీ ఏకీకరణను మాజిని, కవూర్, గారిబాల్డిలు పూర్తి చేశారు. ఇందులో 5 దశలున్నాయి.

మొదటిదశ: మాజిని నెపొలియన్ 3 సహాయంతో సార్డీనియాను, ఆస్ట్రియాను ఓడించి లాంబార్డీని స్వాధీనం చేసుకున్నాడు.

రెండవదశ: కౌంట్‌కవూర్ టస్కనీ, పార్మా, మొదేనాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపించాడు. ఫలితంగా ఆ మూడు రాజ్యాలు సార్డీనియా భుభాగాలయ్యాయి.

మూడవదశ: గారీబాల్డీ ఎర్రచొక్కా దళాన్ని తయారు చేశాడు.వాటి సహాయంతో సిసిలీని, నేపుల్సును స్వాధీనం చేసుకున్నాడు.

నాల్గవదశ: 1866లో ఆస్ట్రియా జర్మనీ చేతుల్లో ఓడిపోయింది. బిస్మార్క్‌కు సహయం చేసినందుకు అతడు వెనీషియాను సార్డీనియాకు అప్పగించాడు.

అయిదవదశ: సార్డీనియాకు చెందిన విక్టర్ ఇమ్మానుయేలు-2, రోమ్‌ను స్వాధీనం చేసుకొని ఇటలీకి రాజధానిగా చేయడంతో ఇటలీ ఏకీకరణ పూర్తి అయినది.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. నెపోలియన్ జన్మస్థలం

ఎ) సార్డీనియా బి) సిసిలీ సి) రోమ్ డి) కోర్సికా

2. నెపొలియన్ ను ప్రభావితం చేసిన తత్వవేత్త

ఎ) సొక్రటిస్ బి) రూసో సి) పొల్టెర్స్ డి) అరిస్టాటిల్

3. వాటర్లూ యుద్ధం జరిగిన సం।।

ఎ) 1813 బి) 1814 సి) 1816 డి) 1815

4. వియన్నా మహసభ జరిగిన సం।।

ఎ) 1848 బి) 1840 సి) 1830 డి) 1815

5. రైన్ కాన్ఫడరేషన్ ఏర్పాటు చేసినది

ఎ) నెపోలియన్ బి) బిస్మార్క్ సి) మాజిని డి) మెటర్నిక్

6. ఎర్రచొక్కా దళం (Red shirts) రూపకర్త

ఎ) మాజిని బి) బిస్మార్క్ సి) కవూర్ డి) గారిబాల్డి

7. కవూర్ నడిపిన పత్రిక

ఎ) రిసార్జిమెంటో బి) ఇస్ క్రా

సి) మెయిన్ కాంఫ్ డి) ఇల్ పాపలో 'డి' ఇటాలియా

8. దాస్ కాపిటల్ గ్రంథకర్త

ఎ) లూయిబ్లాక్ బి) కారల్‌మార్క్స్ సి) ప్లాటో డి) అరిస్టాటిల్

9. యంగ్ ఇటలీని స్థాపించినది

ఎ) మాజిని బి) కవూర్ సి) గారిబాల్డి డి) బిస్మార్క్

10. తృతీయ ఇంటర్‌నేషనల్ ఏర్పాటు చేసిన ప్రదేశం

ఎ) పారిస్ బి) మాస్కో సి) బెర్లిన్ డి) లండన్

11. నెపోలియన్ ఆఖరి సారిగా ఓడిపోయిన యుద్ధం

ఎ) లిప్‌జిగ్ బి) డ్రెస్టన్ సి) వాటర్లూ డి) మ్యూనిచ్

12. బిస్మార్క్ ఏ దేశ ప్రధానమంత్రి

ఎ) ఆస్ట్రియా బి) ప్రష్యా సి) ఇటలీ డి) రష్యా

13. పనిహక్కు సూత్రాన్ని ప్రతిపాదించినది.

ఎ) ధీర్స్ బి) లూయిబ్లాంక్ సి) మార్క్స్ డి) ఫిలిప్

14. ఐక్య జర్మనీ పాలకుడుగా నియమితులైనది ఎవరు

ఎ) విలియం – 2 బి) ఫ్రెడిరిక్ విలియం సి) మొదటి విలియం డి) బిస్మార్క్

15. నెపోలియన్‌కు వ్యతిరేకంగా మిత్రరాజ్య సైన్యాలకు నాయకత్వం వహించినది

ఎ) బిస్మార్క్ బి) మెటర్నిచ్ సి) కవూర్ డి) మాజిని

జవాబులు

1. డి 2. బి 3. డి 4. డి 5. ఎ 6. డి 7. ఎ 8. బి 9. ఎ 10. బి 11. సి 12. బి 13. బి 14. సి 15. బి

ఖాళీలను పూరించండి

1. ..... కాలంలో ఫ్రాన్స్‌లో 1830 విప్లవం చెలరేగింది.
2. ..... కాలంలో ఫ్రాన్స్‌లో 1848 విప్లవం చెలరేగింది.
3. ఇంగ్లాండ్‌ను ఓడించడానికి నెపోలియన్ ..... ప్రవేశపెట్టాడు.
4. లీప్‌జిగ్ యుద్ధాన్ని ..... అంటారు.
5. ఆస్ట్రియా రాజధాని.....
6. ఫ్రెంచి విప్లవం జరిగిన సం॥.....
7. లూయి ఫిలిప్ మంత్రియైన ..... తన అవినీతి చర్యల వల్ల ప్రజలను విసిగించాడు.
8. బలప్రయోగ విధానాన్ని అనుసరించినది.....
9. కమ్యూనిస్ట్ మోనిపెస్టో గ్రంథకర్త.....
10. 'చరిత్ర అంటే వర్గ పోరాటానికి చెందిన రికార్డు తప్ప మరేమికాదు' అన్నది.....
11. ప్రాంకో–ప్రష్యన్ యుద్ధం ..... సంధితో ముగిసింది.
12. పనిహక్కు సూత్రాన్ని ప్రతిపాదించినది.....

13. ఐక్యజర్మనీ మొదటి చక్రవర్తి.....
14. కవూర్ నడిపిన పత్రిక .....
15. ప్రాంకో ప్రష్యా యుద్ధం జరిగిన సం॥ .....
16. వియన్నా కాంగ్రేస్ కు అధ్యక్షత వహించినది.....
17. జర్మనీలో దిగువ సభ.....
18. నెపొలియన్ మరణించిన సం॥ .....
19. ఇటలీలోని రహస్య విప్లవ సంఘం.....
20. 'రైన్ కాన్ఫడరేషన్' ను ఏర్పరచినది.....

జవాబులు

1. 10 వచార్లెస్ 2. లూయి ఫిలిప్ 3. ఖండాంతర వ్యవస్థను 4. బ్యాటిల్ ఆఫ్ నేషన్స్
5. వియన్నా 6. 1789 7. గుయిజోట్ 8. బిస్మార్క్ 9. కార్ల్‌మార్క్స్
10. కార్ల్‌మార్క్స్ 11.ప్రాంక్ ఫర్ట్ 12. లూయిబ్లాంక్ 13. మొదటి విలియమ్
14. రిసార్జిమెంటో 15. 1866 16. మెటర్నిక్ 17. రీచ్ స్టాగ్ 18. 1821
19. కార్బోనరీ 20. నెపోలియన్

జతపరచండి

1.

1.	బ్యాటిల్ ఆఫ్ నేషన్స్	( )	ఎ) బిస్మార్క్
2.	ఎల్బాదీవి	( )	బి) ప్రజల రాజు
3.	లూయీ ఫిలిప్	( )	సి) నెపోలియన్
4.	కొస్సుత్	( )	డి) లీప్‌జిగ్
5.	క్రూరమైన బలప్రయోగం	( )	ఇ) హంగరీ
6.	ఇసబెల్లా	( )	ఎఫ్) స్పెయిన్

జవాబులు

1. డి 2. సి 3. బి 4. ఇ 5. ఎఫ్

1.	చార్లెస్ అల్బర్ట్	( )	ఎ) మాజినీ
2.	యంగ్ ఇటలీ	( )	బి) కార్ల్‌మార్క్

3. ఫ్రెడరిక్ విలియమ్ ( ) సి) సార్డీనియా
4. దాస్ కాపిటల్ ( ) డి) సామ్యవాదం
5. లూయిబ్లాంక్ ( ) ఇ) జర్మనీ

జవాబులు

1. సి 2. ఎ 3. ఇ 4. బి 5. డి